రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

కాటారం, జూలై 2 : మండలంలోని గారెపల్లి (కే) పీఏసీఎస్‌లో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో పలువురు రైతుల నుంచి రైతు భరోసాపై అభిప్రాయాలు సేకరించారు. సన్న, చిన్నకారు రైతుల నుంచి 10 ఎకరాల వరకు సాగు చేసేవారికి పెట్టుబడి సాయం అందజేయాలని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. 216 మంది రైతులు పాల్గొనగా 114 మంది 10 ఎకరాలు, 72 మంది 5 ఎకరాలు, 10 మంది రైతులు గిట్టుబాటు ధర లు కల్పించాలని, మరికొందరు వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రాయితీలపై పనిముట్లు అందజేయాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ తోటపల్లి ప్రశాంత్, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎంపీటీసీ జాడి మహేశ్వరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకొని పథకాలను అమలు చేయడం సంతోషకరమన్నారు. ఈ సమావేశంలో ఏడీఏ శ్రీనివాసరావు, ఏవో రామకృష్ణ, సహకార శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ రాధిక, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దబ్బెట స్వామి, డైరెక్టర్లు రాజబాపు, కృష్ణవేణి, అజయ్, రమేశ్, హిమాకర్, సత్యం, రాజయ్య, సీఈవో ఎడ్ల సతీశ్, సిబ్బంది గోపాల్, రాజబాపు, అమీన్ పాల్గొన్నారు.

సమగ్ర వ్యవసాయ విధానంపై అవగాహన

కాటారం రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. సమగ్ర వ్యవసాయ విధానం, సేంద్రియ పద్ధతులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్‌పై రైతులకు వివరించారు. ఎంపీపీ సమ్మయ్య తన అభిప్రాయాలను వెల్లడించారు. గతంలో మాదిరిగా రైతులకు ఒకే రకమైన పంట సాగు చేసి నష్టపోకుండా నాలుగైదు రకాల పంటలు వేయడంతోపాటు వ్యవసాయ అనుబంధ రంగాల్లో రాణించేలా రైతు నేస్తం ద్వారా వారిలో అవగాహన తీసుకురావాలని కోరారు. ఏవోలు రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి: రైతు భరోసా పథకం అమలుకు మండలకేంద్రంలోని రైతు వేదికలో పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఏడీఏ శ్రీధర్‌తో పాటు తహసీల్దార్ రవీందర్, ఏవోలు, రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు రైతులు 10 ఎకరాలలోపు భూమి ఉన్నవారికే రైతు భరోసా ఇవ్వాలని, అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లించాలని అధికారులకు సూచించారు.

ములుగురూరల్‌లో..

ములుగురూరల్: ప్రభుత్వం కల్పించనున్న రైతు భరోసాపై మంగళవారం జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో సమావేశం నిర్వహించారు. రైతుల అభిప్రాయాలను లిఖిత పూర్వకంగా స్వీకరించారు. ఏడీ శ్రీపాల్, ఏవో సంతోష్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి రూరల్, జూలై 2: ఆలయాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని, అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎండోమెంట్ అధికారులతో నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. రేగొండ మండలం కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, చిట్యాల మండలం నైన్‌పాక నాపాక ఆలయ అభివృద్ధితో పాటు పలు దేవాలయాల అభివృద్ధికి సంబంధించిన పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను ప్రణాళికతో వినియోగించుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. సమీక్షలో దేవాదాయ శాఖ వరంగల్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రావు, అసిస్టెంట్ కమిషనర్ సునీత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమేశ్ రావు, ఏఈ దుర్గాప్రసాద్, భూపాలపల్లి డివిజన్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

'మేడిగడ్డ'లో కొనసాగుతున్న వరద

దిగువకు వెళ్తున్న వరద నీరు

మహదేవపూర్, జూలై 2 : కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అంతర్భాగమైన లక్ష్మీ(మేడిగడ్డ) బరాజ్‌కు వరద ప్రవాహం కొనసాగుతున్నది. ఎగువన కురుస్తున్న వర్షాలతో మహారాష్ట్రలోని ప్రాణహిత నది ద్వారా మంగళవారం బరాజ్‌కు ఇన్‌ఫ్లో 12వేల క్యూసెక్కులు రాగా, అంతే స్థాయిలో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. వరద ప్రవాహాన్ని భారీ నీటిపారుదల శాఖ అదికారులు పర్యవేక్షిస్తున్నారు. వరద ప్రవాహం మరింత పెరగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, the undersigned **ARABUNNISA HUSAIN, W/o. MOHAMMED KHAJA PASHA,** of my name as **ARAB UNNISA** have Changed my name to **ARABUNNISA HUSAIN,** R/o. H.No. 14-7-124, Opp: Zam Zam Masjid, Nizampura, Warangal, T.S.-506002, India.
NTW-00

CHANGE OF NAME
I, **AMEENA BEGUM, D/o. MD. THAJUDDIN,** R/o. H.No. 3-9-163, Reddy Colony, Hanamkonda. From know on wards, I will be called as **AMINA FIRDOUS, D/o. MD. THAJUDDIN,** Hanamkonda.

CHANGE OF NAME
I, **REENA BEGUM, D/o. MD. THAJUDDIN,** R/o. H.No. 3-9-163, Reddy Colony, Hanamkonda. From know on wards, I will be called as **ANISA FATIMA, D/o. MD. THAJUDDIN,** Hanamkonda.

WANTED
jobs Apply Now!
★**హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్** నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

రోగులకు మెరుగైన వైద్యం సేవలందించాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

సౌకర్యాలపై రోగుల బంధువులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

మహదేవపూర్/ కాళేశ్వరం, జూలై 2 : రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ సామాజిక దవాఖానను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, రిజిష్టర్లు, మందుల స్టాక్‌ను తనిఖీ చేశారు. డయాలసిస్ కేంద్రం, దవాఖానలోని పలు వార్డులు, ఎక్స్‌రే గది, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. రక్త పరీక్షల నిర్వహణపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. జనరల్ వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలు, వసతులపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ వైద్యులతో సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. రోగులతో మర్యాదగా మెలగాని సూచించారు. ఆసుపత్రి ఆవరణలో చెత్తా చెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ గంటా చంద్రశేఖర్, అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కాళేశ్వరంలో కలెక్టర్ పర్యటించారు. కన్నెపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలను సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. అక్కడ నుంచి ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి సమస్యలపై ఆరా తీశారు. అనంతరం కుంట్ల నుంచి మద్దులపల్లి వరకు ఇసుక లారీల ప్రభావంతో దెబ్బతిన్న రోడ్డును పరిశీలించి ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ అధికారులతో అక్కడే సమీక్షించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట తసీల్దార్ ప్రహ్లాద్, ఏఈ రవీందర్, సీడీపీవో రాధిక ఉన్నారు.

పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

ములుగురూరల్, జూలై 2 : పాఠశాల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ టీఎస్ దివాకర సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 244 ఎంపిక చేసిన అమ్మ ఆదర్శ పాఠశాలలో 231 పాఠశాలల పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలిన 12 పాఠశాలల్లో పనులను వేగవంతం చేసి, 10 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. జూలై 10 నాటికి ప్రతి ప్రభుత్వ పాఠశాల సంపూర్ణంగా సన్నద్ధం కావాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ శ్రీజ, డీఈవో పాణిని, పీఆర్ ఈఈ అజయ్‌కుమార్, ఆర్‌అండ్‌బీ వెంకటేశ్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, డీఈ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడిగా లక్ష్మణ్

మహదేవపూర్, జూలై 2 : మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఆవరణలో మంగళవారం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల కమిటీని నియమించారు. అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మెరుగు లక్ష్మణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మోటం వెంకటేశ్వర్లు, ఆర్గనైజ్ సెక్రటరీగ్లా సమ్మయ్య, కోశాధికారిగా పురుషోత్తం, సహాయ కార్యదర్శిగా రాములు ఉన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

గోవిందరావుపేట : ఆశ కార్యకర్తలతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

గణపురం, జూలై 2 : సీజనల్ వ్యాధులతో వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో మధుసూదన్ అన్నారు. మంగళవారం ఆయన చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ దోమలు, ఈగల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు వారి సబ్ సెంటర్లకు ప్రతిరోజూ వెళ్లి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం పీహెచ్‌సీ నూతన భవనం, చెల్పూర్ సబ్ సెంటర్ -2, బొబ్బలోనిపల్లిలో నూతన సబ్ సెంటర్-1 భవనాన్ని పరిశీలించారు.డాక్టర్లు స్వాతి, గీత, గౌతమ్ ఉన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి : జిల్లా వైద్యాధికారి అప్పయ్య

గోవిందరావుపేట: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి అప్పయ్య అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్యాధికారి చంద్రకాంత్ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుత సీజన్‌లో ఎలాంటి సమ స్య తలెత్తినా వెంటనే స్థానిక పీహెచ్‌సీకి పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయూష్ వైద్యాధికారిణి సునిత, సిబ్బంది పాల్గొన్నారు.

వరదలపై అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ దివాకర

సమ్మక్క బరాజ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

కన్నాయిగూడెం, జూలై 2 : వరదల సమయంలో అధికారులు అప్రత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని వరద ముంపు గ్రామాల్లో పర్యటించారు. అనంతరం మండల విద్యా వనరుల కేంద్రంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయం వద్ద వనమహోత్సవంలో మొక్క నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరదల సమయంలో ముందస్తుగా గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల ప్రజల కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల సహకారంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. వాగులు, ఒర్రెలు, గోదావరి తీరాల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. వరద ముంపు బాధితుల కోసం జిల్లాలో ఇప్పటికే నాలుగు బోట్లు సిద్ధంగా ఉన్నాయని, అవసరం మేరకు మరో రెండు బోట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఎంతమంది పిల్లలు వస్తున్నారు? పౌష్టికాహారం అందిస్తున్నారా? అని సీడీపీవో హేమలతను అడిగి తెలుసుకున్నారు. త్వరలో అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఏకరూప దుస్తులను అందించనున్నట్లు చెప్పారు. మండలకేంద్రంలో బ్యాంక్ ఏర్పాటు, తుపాకులగూడెం సమ్మక్క బరాజ్‌కు దగ్గరలో ఉన్న భూపాలపట్నం హైవే 163 వరకు రోడ్డును ఏర్పాటు చేయడంతో పాటు పలు సమస్యలను వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్ కలెక్టర్‌కు వివరించారు. స్పందించిన ఆయన బ్యాంక్ ఏర్పాటుకు కావాల్సిన బిల్డింగ్‌ను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సూచించారు. తుపాకులగూడెం సమ్మక్క బరాజ్, ముప్పనపల్లిలో నిర్మాణంలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల భవనం, కొత్తూరు, బంగారుపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటనారాయణ, ఎంపీపీ సమ్మక్క, ఎంపీడీవో వనిత, తహసీల్దార్ సలీం, వైద్యుడు అభినవ్, ఎంపీవో రామకృష్ణ, ఇరిగేషన్ ఈఈ జగదీశ్, పీఆర్ ఏఈ భిక్షపతి, ఆర్‌డబ్ల్యూ ఏఈ నర్సింహాచారి పాల్గొన్నారు.

బొగ్గు బ్లాకుల వేలాన్ని వెంటనే రద్దు చేయాలి

- 5న రాష్ట్ర వ్యాప్త ఆందోళనను విజయవంతం చేయాలి
- వామపక్ష పార్టీల నాయకులు ప్రవీణ్ కుమార్, రాజయ్య

సమావేశంలో మాట్లాడుతున్న వామపక్ష పార్టీల నాయకులు

కృష్ణకాలనీ, జూలై 2 : బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని వెంటనే రద్దు చేయాలని వామపక్ష పార్టీల నాయకులు సొత్కూ ప్రవీణ్‌కుమార్, వెలిశెట్టి రాజయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణ, బ్లాకుల వేలాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం నిలిపివేయాలన్నారు. దేశంలో బీజేపీ మూడో సారి అధికారంలోకి రాగానే 60 సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేసి ప్రైవేట్ సంస్థలకు అప్పగించే కుట్ర చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని శ్రావణపెల్లి ఓసీని వేలం వేయడానికి సిద్ధపడిందని, ప్రైవేటీకరణ సింగరేణి మనుగడకు గొడ్డలిపెట్టులాంటిదన్నారు. ఉత్తర తెలంగాణకే గుండెకాయలాంటి సింగరేణి సంస్థను బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర బొగ్గు గనుల మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి వేలాన్ని ఆపకపోవడం సిగ్గు చేటన్నారు. బొగ్గు బ్లాకుల వేలాన్ని నిరసిస్తూ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నదని, దానిలో భాగంగానే అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించే ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వామపక్ష పార్టీల నాయకులు క్యాతరాజు సతీశ్ కుమార్, జోసెఫ్, శ్రీకాంత్, పీక రవికాంత్, వెంకటేశ్, తిరుపతి, రాజయ్య, రమేశ్, శేఖర్, పాల్గొన్నారు.

హెచ్ఐవీ రోగులకు వైద్య సేవలు మెరుగుపర్చాలి

ములుగురూరల్, జూలై 2 : ములుగు జిల్లాకు మంజూరైన ఏఆర్‌టీ కేంద్రం ద్వారా హెచ్ఐవీ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డీడీ డాక్టర్ సీహెచ్ చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం బండారుపల్లి రోడ్‌లో ఏర్పాటు చేస్తున్న ఏఆర్టీ కేంద్రాన్ని స్థానిక వైaద్యాధికారులతో కలిసి ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏఆర్టీ కేంద్రం అందుబాటులోకి రావడం వల్ల జిల్లాలోని హెచ్ఐవీ వ్యాధి గ్రస్తులకు అన్ని రకాల ఆరోగ్య సేవలను ఉచితంగా అందే అవకాశం ఉందన్నారు. ఆయన వెంట దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, ఎయిడ్స్, కుష్ఠు నియంత్రణ అధికారి డాక్టర్ పోరిక రవీందర్‌నాయక్, స్టేట్ మేనేజర్ ప్రభాకర్, దిశ క్లస్టర్ మేనేజర్ జ్యోతి, నర్సింగ్, వైద్య సిబ్బంది ఉన్నారు.

కలెక్టర్ టీఎస్ దివాకర్‌కు ఘన సన్మానం

ములుగురూరల్, జూలై 2 : ములుగు జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన టీఎస్ దివాకరను మంగళవారం జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజాల భిక్షపతిగౌడ్ కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ములుగు జిల్లా పేరును సమ్మక్క-సారలమ్మ ములుగు జిల్లాగా మార్చేందుకు అభిప్రాయ సేకరణకు ప్రభుత్వం అనుమతులిచ్చిందని తెలపడాన్ని హర్షిస్తూ కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు. ఆయన వెంట కళాకారుడు మల్లేశ్ యాదవ్ ఉన్నారు.

మహిళా క్యాంటిన్ కోసం స్థల పరిశీలన

ములుగురూరల్, జూలై 2 : మహిళా సంఘాల ద్వారా నిర్వహించే మహిళా క్యాంటీన్ల ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాన్ని మంగళవారం డీఆర్డీవో శ్రీనివాస్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసేందుకు మహిళా క్యాంటిన్ల కోసం కలెక్టరేట్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ప్రస్తుత క్యాంటీన్‌తో పాటు ప్రభుత్వ దవాఖానలో ఏర్పాటు చేసే క్యాంటిన్ కోసం స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. త్వరలో రెండు ప్రాంతాల్లో క్యాంటీన్లను ఏర్పాటు చేసి, ప్రారంభించిననున్నట్లు తెలిపారు.

ఓపెన్ ప్లాట్లను శుభ్రంగా ఉంచుకోవాలి

ములుగురూరల్, జూలై 2 : ములుగు జిల్లా కేంద్రంలోని ఓపెన్ ప్లాంట్లలో ఉన్న చెత్తాచెదారంతో పాటు చెట్లను తొలగించాలని లేకుంటే రూ. 10 వేల జరిమానాను విధించనున్నట్లు పంచాయతీ ఈవో రఘు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా జీపీ సిబ్బందితో కాల్వలను శుభ్రం చేయించడంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించి గడ్డి మందును స్ప్రే చేయించారు. రఘు మాట్లాడుతూ ఓపెన్ ప్లాట్‌లో పేరుకుపోయిన చెత్తా చెదారం, చెట్లు, మురికి నీరు కారణంగా చుట్టు పక్కల ప్రజలు అనారోగ్య భారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు.

పస్రా సీఐగా రవీందర్ బాధ్యతల స్వీకరణ

గోవిందరావుపేట, జూలై 2 : పస్రా సీఐగా రవీందర్ మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం ఆయన ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ శాఖ కార్యాలయంలో ఎస్పీ శబరీష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతూ పస్రా, తాడ్వాయి పోలీస్‌స్టేషన్ల పరిధిలోని ప్రజలకు శాఖా పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తినా పరిష్కరించడంలో ముందుండనున్నట్లు తెలిపారు.

అకినేపల్లి మల్లారంలో పీసా గ్రామసభ

మంగపేట, జూలై 2 : మండలంలోని అకినేపల్లి మల్లారంలో మంగళవారం పీసా గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు సమ్మక్క-సారలమ్మ పేరుగా మార్చడంపై గ్రామసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అదే విధంగా మరో గిరిజనులకు సంబంధించిన ఆరు అంశాలను సైతం గ్రామసభలో ఆమోదం తెలిపారు. ఈ గ్రామ సభలో పీసా జిల్లా అధ్యక్షుడు ముత్యాలరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కనుల పండువగా రేణుకా ఎల్లమ్మ బోనాలు

చిట్యాల, జూలై 2 : మండలకేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రేణుకాఎల్లమ్మ తల్లి బోనాలను కనుల పండువగా నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, యువకుల నృత్యాలతో మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర శ్రీధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు గాజర్ల మల్లేశ్, సభ్యులు బుర్ర మురళి, దేవేందర్, శ్రీనివాస్ గౌడ్, సంఘం పెద్దలు పాల్గొన్నారు.

ఐఎఫ్ఎస్ అభ్యర్థికి సన్మానం

ములుగురూరల్, జూలై 2 : సివిల్స్ ఫలితాల్లో ఐఎఫ్ఎస్ అధికారిగా ఎన్నికైన పోరిక లవణ్‌కుమార్‌ను బంజారా నాయకులు ములుగులో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి, లవణ్‌కుమార్‌తో పాటు అతడి చిన్న నాన్న అయిన భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు రవీందర్ నాయక్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు మాట్లాడుతూ అహర్నిశలు కష్టపడి చదివితే ఉన్నత స్థానానికి చేరుకోవచ్చనడానికి లవణ్‌కుమార్ నిదర్శమని కొనియాడారు. లవణ్‌కుమార్ తల్లిదండ్రులు ప్రమీల-సురిదాస్‌సింగ్, బంజార నాయకులు దేవ్‌సింగ్, సోమానాయక్, సారయ్య, రాజు, అనంతరామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు అవగాహన అవసరం

గోవిందరావుపేట, జూలై 2 : పాఠశాలలతో పాటు పలు చోట్ల జరిగే ప్రమాదాలపై విద్యార్థులు అవగాహన ఎంతో అవసరమని ఎన్‌డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర అన్నారు. మండలంలోని ప్రాజెక్ట్‌నగర్ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల ద్వారా ఒక్కసారిగా వరద వస్తే ఎలా రక్షించుకోవచ్చుననే అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. తహసీల్దార్ సృజన్‌కుమార్, ఎస్సై కమలాకర్, ఎంపీవో సాజిదాబేగం, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

డీఈవోను కలిసిన గెజిటెడ్ హెచ్ఎలు

భూపాలపల్లి రూరల్, జూలై 2 : జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రాజేందర్‌ను మంగళవారం డీఈవో కార్యాలయంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, కలెక్టర్, ఎమ్మెల్యే సహకారంతో ప్రతి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో స్కావెంజర్ నియామకానికి చర్యలు తీసుకోవాలని డీఈవోను కోరారు. జిల్లా అధ్యక్షుడు ఒంటేరు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి మండల రవీందర్‌రెడ్డి, కోశాధికారి కొడపాక రఘుపతి, స్టేట్ కౌన్సిలర్ ప్రభాకర్, హెచ్ఎంలు రమేశ్, శైలజ, అశోక్ , లక్ష్మిప్రసన్న పాల్గొన్నారు.

మేడిపల్లి ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఐటీడీఏ డీడీ

కాటారం, జూలై 2 : మండలంలోని మేడిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఏటూరునాగారం ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ ప